## విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ



దోమ,జూన్ 26 : మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌యాదవ్‌తో కలిసి సంవత్సరానికి సరిపడా నోట్ బుక్సును ఇతర సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దోమ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులుగౌడ్,అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నిర్మల, మాజీ వార్డు సభ్యుడు రమేశ్,ట్రస్టు సభ్యులు సుజాత, మణెమ్మ, లింగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంలకు సన్మానం..



బొంరాస్‌పేట, జూన్ 26 : బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని ఉన్నత పాఠశాలలకు ఇటీవల పదోన్నతుల ద్వారా వచ్చిన జీహెచ్‌ఎంలకు బుధవారం బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానం చేశారు. చౌదర్‌పల్లి జీహెచ్‌ఎం రవీందర్, దుద్యాల జీహెచ్‌ఎం విజయరామారావు, కుదురుమళ్ల జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి, హకీంపేట జీహెచ్‌ఎం నరేందర్‌లకు ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఎంఈవో రాంరెడ్డి, బొంరాస్‌పేట జీహెచ్‌ఎం హరిలాల్, టీవీవీ నాయకులు రవీందర్‌గౌడ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, జలంధర్‌రెడ్డి, యూటీఎఫ్ నాయకుడు గౌరారం గోపాల్ శాలువాలతో సత్కరించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల



దోమ, జూన్ 26 : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈ నెల 30 వ తేదీ ఆదివారం సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను పురస్కరించుకొని బుధవారం దోమ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు హెచ్ సత్యయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘాల నాయకులతో కలిసి విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రఘురాం,శేఖర్,సీహెచ్ సత్యయ్య, వెకటేశ్, ప్రభు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటికాలువ గండి పూడ్చివేత



బొంరాస్‌పేట, జూన్ 26 : బొంరాస్‌పేట పెద్ద చెరువుకు ప్రధానమైన ఏటికాలువకు పడ్డ గండిని గ్రామ రైతులు పూడ్చివేశారు. గత ఏడాది భారీ వర్షాలకు చెరువు నిండిన తరువాత ఏటి కాలువకు గండిపడింది. చెరువు నిండడంతో గండిని రైతులు పట్టించుకోలేదు. ప్రస్తుతం వర్షాల సీజన్ ప్రారంభం కావడంతో పైనుంచి చెరువులోకి వచ్చే వరద నీరు గండి ద్వారా వాగులోకి వృథాగా పోకుండా జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో గండిని పూడ్చివేశారు. ముమ్మందు వర్షాలు కురిస్తే వరద నీరు ఏటి కాలువ ద్వారానే చెరువులోకి వచ్చి చేరుతాయి. గండి పూడ్చడంతో చుక్కనీరు కూడా వృథాగా పోకుండా చెరువులోకి వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు వీరేశం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ బంద్ ప్రశాంతం



పరిగిలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

కులకచర్ల/పరిగి, జూన్ 26: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను తగ్గించాలని తదితర విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ ఇచ్చిన పాఠశాలల బంద్ పరిగిలో ప్రశాంతంగా జరిగింది. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బంది కలిగించే విధంగా పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఫీజులు తగ్గించే విధంగా ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోలని ఏబీవీపీ నాయకులు డిమాండు చేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ముందుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట, జూన్ 26 : దవాఖానాలలో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్‌వోసీలను కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మహంతిపూర్ గ్రామానికి చెందిన సొమ్యకు రూ.1.40 లక్షలు, దుద్యాలకు చెందిన అంజయ్యకు రూ.1.20 లక్షలు, దౌల్తాబాద్‌కు చెందిన రవికి రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయ్యాయి.

# బషీరాబాద్ అభివృద్ధికి చేయూత

### సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్‌రెడ్డి , ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

బషీరాబాద్, జూన్ 26 : వెనుకబడిన బషీరాబాద్ మండలానికి అధిక నిధులు కేటాయించి అన్ని విధాల అభివృద్ధి చేశామని జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2006 నుంచి తనకు బషీరాబాద్‌తో అనుబంధం ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. మండల అభివృద్ధికి జడ్పీ నిధులు అత్యధికంగా కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లా డుతూ విద్యాపరంగా మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. పాఠశాలలు ప్రారం భంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మండలంలో జూనియర్ కాలేజీ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదు ర్కొన్నారని, ఈ విద్యా సంవత్సరం నుంచి కాలేజీ ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలకు సైన్స్ ల్యాబ్, అదనపు గదుల నిర్మాణానికి ఇప్పటికే రూ.27లక్షల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. మండలంలోని అన్ని పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో పని చేస్తుందన్నారు. అనంతరం 60 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జడ్పీ చైర్ పర్సన్‌తో కలిసి పంపిణీ చేశారు. చివరి సర్వసభ్య సమావేశం కావడంతో ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వైస్ ఎంపీపీ అన్నపూర్ణ, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో రాఘవులు, ఎంపీవో రమేశ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, వేదికపై జడ్పీచైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి

## విద్యార్థి అదృశ్యం



కులకచర్ల, జూన్ 26 : ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన కులకచర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అన్వేశ్ రెడ్డి కథనం ప్రకారం కులకచర్ల మండలం బొం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దండు సిద్దార్థ (16) కులకచర్ల మండలం చిన్న అంతారం గ్రామంలో చిన్నమ్మ దగ్గర ఉంటూ పుట్ట పహాడ్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అయితే పాఠశాలకు వెళ్ల నని పలుమార్లు పాఠశాలకు వెళ్లకుండా ఉండే వాడని, దీంతో పాఠశాలకు సక్ర మం గా వెళ్లకుంటే మీ ఇంటికి వెళ్లు అని చెప్పడంతో మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి కనిపించకుండా పోయాడు. బొంరెడ్డిపల్లికి తల్లి ఇంటికి రాక పోవడం, చిన్నమ్మ ఇంటికి వెళ్లక పోవడంతో చుట్టు పక్కల బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదని సిద్దార్థ తల్లి శ్యామ లమ్మ బుధవారం పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఆమె ఫిర్యా దు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

వికారాబాద్, జూన్ 26 : బాలికకు మాయ మాటలు చెప్పి మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదైన ఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణానికి చెందిన బాలిక (14) పాఠశాలకు వెళ్తుతుండగా మోమిన్ పేట మండలానికి చెందిన యువకుడు బాలికకు మాయమాటలు చెప్పి ఈ నెల 24న తీసుకెళ్లాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు సంగారెడ్డి జిల్లా సదాశివ పేటలో ఉన్న బాలికను 25న గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిందితుడు పోలీసుల రాకను పసిగట్టి పారిపోయాడని త్వరలో అతన్ని పట్టుకుంటామని సీఐ తెలిపారు.

# మాదకద్రవ్య రహిత పరిగి లక్ష్యం కావాలి






పరిగిలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నిషేధంపై జరిగిన ర్యాలీలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్, ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కులకచర్ల/పరిగి, జూన్ 26 : పరిగి నియోజకవర్గాన్ని మాదక ద్రవ్యరహితంగా మార్చాలని పరిగి సీఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం పరిగిలోని గ్లోబల్ కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నిషేధంపై ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలను ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. నిషేధిత డ్రగ్స్, మాదక ద్రవ్యాలను అమ్మినా, కొనుగోలు చేసినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిగితో పాటు పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల మహమ్మారిని రూపుమాపాలని యువతకు సూచించారు. యుక్తవయస్సులోనే యువత చెడు మార్గంలో వెళ్లే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు వారిని సన్మార్గంలో వెళ్లే విధంగా తీర్చిదిద్దలన్నారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ కళాశాల అధ్యాపకులు, ఎస్ఐ సంతోశ్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బషీరాబాద్, జూన్ 26 : మైల్వార్ గ్రామానికి చెందిన శామప్ప టీఎస్ 34, టీ 0631 నెంబర్ గల ట్రాక్టర్‌లో గ్రామ శివారు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ బుధవారం తెలిపారు. ట్రాక్టర్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# గుడుంబా లేని గ్రామాలే సర్కార్ ఆశయం






కొత్తపల్లిలో గుడుంబా నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు, పాల్గొన్న గ్రామస్తులు

కులకచర్ల/పరిగి, జూన్ 26 : గుడుంబా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పరిగి ఇన్‌స్పెక్టర్ నీరజారెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి, చిన్నమేగ్యాతండా గ్రామాల్లో డీపీఈవో ఆదేశాలమేరకు ఏఈఎస్ వికారాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ వికారాబాద్, పరిగి ఎక్సైజ్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 రోజుల్లో గ్రామాల్లో గుడుంబా కనిపించకుండా చేయాలని, గుడుంబా రహిత గ్రామాలుగా మార్చాలని సూచించారు. ఆగస్టు 31 నాటికి గుడుంబా రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్తం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గుడుంబా తయారీ దారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. బెల్లం సరఫరా చేసేవారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. లక్ష రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు అదే పొర పాట్లు చేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. దీనికి గాను ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





స్పీకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీటీఎస్ కాలనీ వాసులు , పార్కు స్థలాన్ని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు

## పార్కు స్థలాన్ని కాపాడుతాం: స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్, జూన్ 26 : వికారాబాద్ మున్సిపల్ లోని 33వ వార్డు బీటీఎస్ కాలనీలో పార్కు స్థలం కబ్జాకు గురి అవుతుందన్న విషయంపై కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నందున వార్డు కౌన్సిలర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ దీనిపై త్వరలో సమీక్ష నిర్వహించి, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అదేవిధంగా స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. పార్క్ ను కబ్జా కు గురి కానివ్వనని కాలనీ వాసులకు స్పీకర్ అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు అశోక్ చారి, వహీద్, కమాల్ రెడ్డి, కృష్ణ, బుచ్చి రెడ్డి, విద్యాకార్ గౌడ్, ప్రభాకర్, రవికుమార్, సుభాన్ రెడ్డి, అనిల్, చంద్రకాంత్ రెడ్డి, భరత్, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LOSS OF DOCUMENT**

I, EEDAGOTTELU VENKATESH, S/o. E.Sailu, R/o. H.No. 8-3-228/678/365, Karmika Nagar, Yousufguda, Hyderabad, TS-500 045. I Lost My Agriculture property Patta Passbook bearing No. T05040350555, Khata No. 937, while travelling from Karmika Nagar to SR Nagar, Hyderabad on 20-05-2024 by bike. If anybody found, please Contact:

**7036711509**

**WANTED**

★ ప్రముఖ స్వచ్ఛంద సంస్థలో పని చేయడానికి ITI ఫిట్టర్ / ఎలక్ట్రీషియన్ / డిగ్రీ సిబ్బంది కావలెను. వికారాబాద్ / శంకరపల్లి ప్రాంత నివాసులకు ప్రాధాన్యత. రెజ్యూమ్‌తో హాజరవ్వండి. ఇంటర్వ్యూ తేది: 30-06-2024 ఆదివారం ఉ|| 10 గం. నుండి. స్థలం: శ్రీ నవజ్యోతి విద్యాలయం, రామయ్యగూడ రోడ్, వికారాబాద్.

NT-339525

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరు మృతి

బషీరాబాద్, జూన్ 26 : ట్రాక్టర్ బైక్ ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రెడ్డిఘణపూర్ గ్రామ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మహబూబ్, దశరథ్ (55) వీఆర్ఏ మోటర్ సైకిల్‌పై బషీరాబాద్ నుంచి గ్రామానికి వెళ్తుతుండగా, గ్రామ సమీపం లోకి రాగానే ఎదురుగా వస్తున్న వస్తున్న ట్రాక్టర్, సైకిల్ మోటర్ ఢీకొన్నాయి. దీంతో సైకిల్ మోటర్‌పై ప్రయాణిస్తున్న దశరథ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, మహబూబ్‌కు తీవ్ర గాయాలు అ య్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించి నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పెండ్లిమడుగు గ్రామ పంచాయతీలో తనిఖీలు




రికార్డులు తనిఖీ చేస్తున్న సీసీఆర్ బృందం సభ్యులు

వికారాబాద్,జూన్ 26 : వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవకతవకలపై ప్రజల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం అనుమతి తీసుకుని పంచాయతీ కార్యదర్శి సమక్షంలో బుధవారం సీసీఆర్ బృందం సభ్యులు రికార్డుల పరిశీలించారు. సరైన రసీదులు, పంచాయతీలో ఉండవలసిన రికార్డులు పూర్తిగా లేకపోవడాన్ని గమనించారు. సభ్యులు సేకరించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి స్థాయిలో రిపోర్టును తయారు చేసి ఆధారాలతో సంబంధిత అధికారులకు అందజేయనున్నారు. అశోక్ కాకర్ల జోనల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో రికార్డులను తనిఖీ చేశారు. బృందం సభ్యులు చరణ్ కాంత్, శివచంద్రం, ప్రసాద్, మణికంత, నరేశ్, శేఖర్, రాఘవేందర్, ఏడుకొండలు, రమేశ్ బాబు,కిష్టయ్య , నర్సింహులు, అహ్మద్, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962